# లీగ్ ఆఫ్ అరబ్ స్టేట్స్ సెక్రెటరీ జనరల్ భారత్ అధికారిక పర్యటన (16-18 డిసెంబర్, 2013)

గౌరవనీయులైన విదేశీ మంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షీద్ ఆహ్వానము పై , లీగ్ ఆఫ్ అరబ్ స్టేట్స్ సెక్రెటరీ జనరల్, హిస్ ఎక్సెలెంసి డా.నబిల్ ఎలరబీ 16-18 డిసెంబర్, 2013 ల మధ్య భారత్ లో అధికారిక పర్యటన చేశారు.

ఈ పర్యటన లో, డా నబిల్ ఎలరబీ గౌరవనీయులైన ఉప రాష్ట్రపతి శ్రీ ఎమ్.హమీద్ అన్సారీ ని మరియు గౌరవనీయులైన విదేశీ మంత్రి శ్రీ సల్మాన్ ఖుర్షీద్ ని కలిసి వారితో సిరియా మరియు మిడిల్ ఈస్ట్ శాంతి ప్రక్రియ తో కలిపి పరస్పర ఆసక్తి కలిగిన అనేక ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాల పై చర్చలు జరిపారు.

ఈ పర్యటన లో ఇంకా భారత్ మరియు అరబ్ స్టేట్స్ ల మధ్య కొత్త మెమోరాండుమ్ ఆఫ్ కోపరేషన్ మరియు 2014-16 గాను ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ పై సంతకాలు చేశారు. ఈ పత్రాలు మంత్రుల మరియు సీనియర్ అధికారుల స్థాయిలో భారత్ మరియు 22- అరబ్ దేశాల మధ్య సంస్థాగత బంధాలకు మరింత నిర్మాణాత్మక ధోరణి లో పని చేసేందుకు అవకాశము ఇస్తాయి. ఇవి ఇంకా వ్యాపారం, పెట్టుబడులు , ఎనర్జి , చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు , సంస్కృతి మరియు కెపాసిటీ బిల్డింగ్ రంగములలో సహకారానికి ఉపయోగ పడతాయి.

భారత్ మరియు అరబ్ ప్రపంచము పురాతనముగా చారిత్రాత్మక , సంస్కృతిక మరియు నాగరిక బంధాలు పంచుకుని వున్నాయి. వ్యతిరేక వలసవాదం మరియు సౌత్-సౌత్ సహకారము లో పంచుకున్న భావాలు మరియు సలహా సంప్రదింపుల ద్వారా అంతర్జాతీయ శాంతి మరియు భద్రత సాధించాలన్న , రక్షించాలన్న మరియు ఇనుమడించాలన్న ఇరు వర్గాల గట్టి నిభద్ధత సహకారము యొక్క మూల చట్రాన్ని నిర్దేశిస్తుంది.

న్యూ ఢిల్లీ

డిసెంబర్ 17, 2013